క్లుప్తంగా

దివ్యాంగురాలికి వీల్‌చైర్ అందజేత



వీల్‌చైర్ అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

జగిత్యాలఅగ్రికల్చర్: జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి ప్రాంతానికి చెందిన పుట్టుకతోనే దివ్యాంగురాలైన తునికి అఖిలకు సాదీ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షుడు గంప నవీన్‌నర్సయ్య వీల్‌చైర్ అందజేశారు. ఈ వీల్‌చైర్‌ను ఆదివారం తెలంగాణ యువచైతన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కథలాపూర్ మండల అధ్యక్షుడు పాలెపు మహేశ్ సహకారంతో వీల్‌చైర్ అఖిలకు అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు మహేశ్, గణేశ్, అవినాశ్, చింటు పాల్గొన్నారు.

బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి భూమిపూజ

మల్యాల: మండల కేంద్రంలోని తూర్పువాడలో బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి ఆదివారం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్యాలలో ఇప్పటికే మత్తడి చెరువు సమీపంలో బతుకమ్మ ఘాట్ నిర్మించామని, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సహకారంతో తూర్పువాడలో మరోవైపు బతుకమ్మ ఘాట్ రూ.5లక్షలతో నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఆసం శివకుమార్, వార్డు సభ్యురాలు కోరెపు వజ్రమ్మ, మాజీ వార్డుసభ్యులు పోచంపల్లి రాయమల్లు, నాయకులు సంగ మల్లేశం, సంగ సత్యనారాయణ, సంగ శ్రీనివాస్, నక్క పర్శరాం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్, ఎంపీటీసీ రవళి పాల్గొన్నారు.

కాటమయ్యకు బోనాలు



బోనాలతో వెళ్తున్న మహిళలు

పెగడపల్లి: మండలంలోని నంచర్లలో గీత కార్మికులు ఆదివారం కాటమయ్య బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. గీత కార్మికుల కుటుంబాలకు చెందిన మహిళలు ఇంటి వద్ద తయారు చేసిన బోనాల ప్రదర్శనతో ఆలయానికి చేరుకున్నారు. కాటమయ్యకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

నిత్యావసరాలు పంపిణీ

రాయికల్: మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ అనారోగ్యంతో బాధపడుతుండగా కుటుంబ పరిస్థితిని గమనించిన జగిత్యాల జిల్లా సహాయక బృందం సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం నిత్యావసర వస్తువులు, నగదు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు సంజీవ్, ఎల్లాల శేఖర్, కాశీరెడ్డి మారుతిరెడ్డి, సంజీవ్‌రెడ్డి, మహర్షి, జీవన్‌లు పాల్గొన్నారు.

మహిళపై లైంగికదాడికి యత్నించిన వ్యక్తిని శిక్షించాలి

కథలాపూర్: మండలంలోని పోసానిపేటలో శనివారం రాత్రి తన ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న మహిళపై లైంగికదాడికి యత్నించిన అదే గ్రామానికి చెందిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని నేషనల్ అట్రాసిటీ ప్రివెన్షన్ ఫోర్స్ జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం కథలాపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సదరు వ్యక్తికి పలుకుబడి ఉండటంతో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో బాధిత మహిళకు న్యాయం చేయకుంటే ఆందోళనలు చేపడుతామని పేర్కొన్నారు.

అనాథ వృద్ధాశ్రమానికి విరాళం

జగిత్యాలజోన్: జిల్లా కేంద్రంలోని శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమానికి దాతలు ఈదివారం రూ.16వేల విరాళాన్ని ఆశ్రమ నిర్వాహకుడు సూరజ్ శివశంకర్‌కు అందజేశారు. జగిత్యాల గాంధీనగర్‌కు చెందిన పారిపెల్లి గంగాధర్–సువర్ణ తమ కూతురు ప్రేమల జ్ఞాపకార్థం రూ.10వేలు, జగిత్యాల కృష్ణానగర్‌కు చెందిన రిటైర్డ్ ప్రైవేట్ ఉద్యోగి మామిడాల చంద్రయ్య రూ.6వేలు అందజేశారు. పారిపెల్లి త్రిలోక్ కుమార్, భువన, వాసం చంద్రకాంత్, లావణ్య, అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.

అలరించిన వీడ్కోలు వేడుక



విద్యార్థినులతో కళాశాల యాజమాన్యం

కోరుట్ల: పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సర విద్యార్థులకు ఆదివారం వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో వినోద్‌కుమార్, సీఐ ప్రవీణ్ కుమార్ అతిథిగా పాల్గొన్నారు. కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ గాడిపల్లి హరిప్రియ అంజయ్య, ప్రిన్సిపాల్లు సకినా రాజు, బెజ్జారపు ప్రవీణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఏడునెలలైనా వెక్కిరిస్తున్న ఖాళీలు

- వైద్యులంతా డిప్యుటేషన్లపైనే విధులు!
- రాయికల్ ఆస్పత్రి.. వైద్యవిధాన పరిషత్‌లో ఉన్నట్లా.. లేనట్లా?
- మంజూరు కాని ఆస్పత్రి డెవలప్‌మెంట్ నిధులు



రాయికల్ ప్రభుత్వ ఆస్పత్రి

రాయికల్: రాయికల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఏడునెలల క్రితం వైద్యవిధాన పరిషత్‌లోకి మారుస్తూ ప్రభుత్వం నుంచి కేవలం ఉత్తర్వులు జారీ అయ్యాయి. కానీ నేటి వరకు ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేయకపోవడంతో అసలు రాయికల్ ఆస్పత్రి వైద్యవిధాన పరిషత్‌లో ఉన్నట్లా.. లేనట్లా? అనే అనుమానాలు అటు వైద్యులకు, ఇటు ప్రజాప్రతినిధులకు ప్రశ్నార్థకంగా మారింది.

వైద్యులను కేటాయించలేదు..

రాయికల్ ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న సూపరింటెండెంట్ రవి, డీజీవో ఒడ్నాల రజిత, ఈఎన్‌టీ రమేశ్, రేడియాలజిస్ట్ సురేందర్, చాతివైద్య నిపుణులు వాణి, చిన్నపిల్లల వైద్య నిపుణులు హర్షిత, కంటి వైద్య నిపుణులు తేజస్విన్ అందరూ కూడా జగిత్యాల జిల్లా ప్రధాన ఆస్పత్రి నుంచి డిప్యుటేషన్లపై రాయికల్‌కు వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. ఏడునెలలు గడుస్తున్నప్పటికీ నేటి వరకు వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో వైద్యులను కేటాయించలేదు. డిప్యుటేషన్‌పై వచ్చిన వైద్యులు సైతం నామమాత్రంగా వైద్యసేవలందిస్తూ తమ ప్రైవేటు ఆస్పత్రుల వైపు మొగ్గుచూపుతున్నారని స్థానికంగా ఆరోపణలు వినవస్తున్నాయి.

మంజూరు కాని ఆస్పత్రి డెవలప్‌మెంట్ నిధులు..

రాయికల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యవిధాన పరిషత్‌లోకి మారి ఏడునెలలు గడిచినప్పటికీ నేటి వరకు ఆస్పత్రి డెవలప్‌మెంట్ నిధులు మంజూరు కాలేదు. దీంతో తన సొంత ఖర్చులతో ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తున్నట్లు సూపరింటెండెంట్ తెలిపారు. ముఖ్యంగా ఆస్పత్రిలో గదులు లేకపోవడం, బెడ్ల కొరత, తాగునీటి సౌకర్యం, జనరేటర్, ఆపరేషన్ థియేటర్‌లో జనరేటర్, ఈసీజీ మిషన్, పల్స్ ఆక్సీమీటర్, ఆటోక్లీనింగ్ మిషన్, ఆక్సిజన్ సిలిండర్ల కొరత ఉండటంతో ప్రసవాల సంఖ్య సైతం తగ్గుముఖం పడుతున్నాయి.

పట్టించుకోని వైద్యవిధాన పరిషత్..

రాయికల్ ఆస్పత్రి వైద్యవిధాన పరిషత్‌లోకి అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం కూడా ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో ఆస్పత్రికి మంజూరు కావాల్సిన వైద్యుల పోస్టులు మంజూరు కాకపోవడంతో ఇటు ప్రజాప్రతినిధులు, అటు అధికారులు సైతం ఎవరికీ చెప్పుకోలేక తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ స్పందించి రాయికల్‌ను వైద్యవిధాన పరిషత్‌లోకి అప్‌గ్రేడ్ చేసి వైద్యులను నియమించేలా చూడాలని పట్టణ, మండల ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



రాయికల్ వైద్యవిధాన పరిషత్‌లోకి వైద్యుల పోస్టులపై ఎలాంటి స్పష్టమైన ఉత్తుర్వులు రాలేదు. ఉత్తర్వులు రాగానే డాక్టర్లను నియమిస్తాం. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

– సుదక్షిణదేవి, వైద్యవిధాన పరిషత్ జిల్లా కో–ఆర్డినేటర్

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

రాయికల్: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని తాట్లవాయి ఆల్యా నాయక్ తండా, కట్కాపూర్, వస్తాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కట్కాపూర్ గ్రామంలో రూ.33లక్షలతో నిర్మిస్తున్న కల్వర్టు పనులను పరిశీలించారు. వివిధ గ్రామాలకు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు పండించిన ప్రతి చివరి గింజ కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, జెడ్పీటీసీ జాదవ్ అశ్విని, సర్పంచ్‌లు రాజమౌళి, రాగి సాగరిక, నందు నాయక్, సుమలత, ఎంపీటీసీలు పద్మ, పార్టీ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

కూల్‌కూల్‌గా.. ముంజకాయలు

రాయికల్: ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. కాగా ఆదివారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ రాయికల్ మండలంలోని ఏడు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్న నేపథ్యంలో తాట్లవాయి గ్రామంలో గీత కార్మికుడు ఎమ్మెల్యేకు తాటిముంజలు ఇచ్చారు.

ఎల్‌వోసీ అందజేత

జగిత్యాలటౌన్: పట్టణంలోని ఆరో వార్డుకు చెందిన బూసరపు తిరుపతి కాలు కోల్పోగా కృత్రిమ కాలు అమర్చేందుకు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండగా స్థానిక నాయకులు ప్రతాప్ ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1.50లక్షలు మంజూరు చేయించారు. తిరుపతి కాలి చికిత్స కోసం మంజూరైన ఎల్‌వోసీ తిరుపతి కుటుంబ సభ్యులకు ఆదివారం జగిత్యాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.

చేతులు, కాళ్లకు ఆరువేళ్లతో బాబు జననం



ఆరువేళ్లతో జన్మించిన బాబు

కోరుట్లరూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం రాత్రి దండవేని రవళి అనే మహిళ ఆరు వేళ్లతో ఉన్న బాబుకు జన్మనిచ్చింది. నిజామాబాద్ జిల్లా ఏరుగట్లకు చెందిన రవళి ప్రసవ వేదనతో కోరుట్ల ఆసుపత్రికి రాగా డాక్టర్ శ్రీలక్ష్మి నార్మల్ డెలివరీ చేశారు. బాబు చేతులు, కాళ్లకు ఆరేసి వేళ్లు ఉన్నాయి. తల్లీ, బిడ్డా ఆరోగ్యంగానే ఉన్నారని డాక్టర్ తెలిపారు.

మధుకర్‌రెడ్డి సేవలు మరువలేనివి



పరామర్శిస్తున్న సత్యరాజ్‌వర్మ

మల్యాల: మండలంలోని తక్కళ్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా ముదుగంటి మధుకర్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సత్యరాజ్ వర్మ కొనియాడారు. మధుకర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం సత్యరాజ్‌వర్మ పరామర్శించారు.

సాయినాథునికి వెండి కిరీటం బహూకరణ

జగిత్యాలటౌన్: ధర్మపురి శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ ధర్మకర్త పల్లెర్ల సురేందర్ దంపతులు జగిత్యాల బైపాస్‌రోడ్డులో గల శ్రీసాయినాథుడికి వెండి కిరీటం సమర్పించారు. ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం మంత్రి ఈశ్వర్ సతీమణి కొప్పుల హేమలత చేతుల మీదుగా సాయినాథుడికి అలంకరించారు. దాత కుటుంబ సభ్యులు, ఆలయ నిర్వాహకులు డా.సతీశ్‌కుమార్, నాగుల కిషన్‌గౌడ్, మార కైలాసం, రాంకిషన్‌రావు, ఆలయ అర్చకులు వేణుగోపాల్‌శర్మ, సంజయ్ పండిత్, రాజేశ్వర్‌శర్మ, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం పాల్గొన్నారు.

కుర్మపల్లిలో బయటపడిన శివలింగం



పూజలు చేస్తున్న గ్రామస్తులు

రాయికల్: రాయికల్ మండలం కుర్మపల్లి గ్రామ శివారులో ఆదివారం శివలింగం బయటపడింది. ఈ విషయం తెలియడంతో గ్రామస్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శివలింగం ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీన్ని చూడడం కోసం సమీప గ్రామాలకు చెందిన ప్రజలు కూడా భారీసంఖ్యలో తరలివస్తున్నారు.

సంక్షిప్త వార్తలు

✦ ప్రశాంతంగా 'మోడల్' ప్రవేశ పరీక్ష

ధర్మపురి: మండలంలోని మగ్గిడి మోడల్ స్కూల్‌లో ఆదివారం ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. చీఫ్ సూపరింటెండెంట్లు బుచ్చన్న, తిరుపతి ఆధ్వర్యంలో డిపార్టుమెంటు అధికారులతో పాఠశాలలో రెండు సెంటర్లు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు.

కోరుట్లరూరల్ మండలంలో..

కోరుట్లరూరల్: మండలంలోని కల్లూరు శివారులో గల ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశం కోసం 458 మంది విద్యార్థులు, 7వ తరగతిలో ప్రవేశాల కోసం 214 మంది, 8వ తరగతిలో ప్రవేశం కోసం 82 మంది, 9వ తరగతిలో ప్రవేశాల కోసం 26 మంది పరీక్ష రాసినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పూదరి నర్సయ్య పేర్కొన్నారు.

✦ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

మెట్‌పల్లి: పట్టణంలోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దొంతుల రాజ్‌కుమార్, కూన గోవర్దన్, చొక్కయ్య, గణేశ్, రాజేశ్వర్‌గౌడ్, రఘుపతిరెడ్డి, దయాకర్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

✦ బీటీ రోడ్ల నిర్మాణాలకు రూ.1.85కోట్లు

పెగడపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణం కోసం గిరిజన సంక్షేమశాఖ నుంచి రూ.1.85కోట్లు మంజూరైనట్లు మంత్రి ఈశ్వర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం మంత్రి ఫోన్ ద్వారా 'సాక్షి'తో మాట్లాడారు. మంజూరైన నిధులు, పనుల వివరాలు వెల్లడించారు. రాజరాంపల్లి నుంచి లంబాడితాండా వరకు రూ.33.75లక్షలు, మద్దులపల్లి నుంచి మందాటి తాండా వరకు రూ.51లక్షలు, కీచులాటపల్లి నుంచి ధర్మారం మండలం నర్సింగాపూర్ తాం వారకు రూ.99.75లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు మంత్రి చెప్పారు.

✦ పేకాట స్థావరంపై పోలీసుల దాడి

సారంగాపూర్: మండ్పలంలోని కోనాపూర్ గ్రామ శివారుల్లో ఆదివారం పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఎస్సై మనోహర్‌రావు కథనం ప్రకారం పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో దాడి చేయగా పేకాట ఆడుతున్న వారు పరారయ్యారు. రూ.2900 నగదు స్వాధీనం చేసుకుని అనుమానితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

✦ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కథలాపూర్: మండలంలోని దూలూర్‌కు చెందిన కోటగిరి భగవాన్‌కు రూ.33,500, మిట్టపెల్లి లక్ష్మికి రూ.20వేలు, కలిగోట పెద్దనర్సయ్యకు రూ.24వేలు, కలిగోట శంకర్‌కు రూ.9వేల విలువ గల చెక్కులను ఆదివారం అందజేసినట్లు ఏఎంసీ చైర్‌పర్సన్ గుండారపు సౌజన్య పేర్కొన్నారు.


✦ శివాలయ పునర్‌నిర్మాణానికి విరాళం

కొడిమ్యాల: మండల కేంద్రంలోని పురాతన గుండ్రప్ప శివాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో సింగపూర్‌కు వెళ్లి ఉద్యోగాలు చేస్తున్న మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.32వేల విరాళం అందజేశారు.

✦ త్రైత సిద్ధాంత గ్రంథాల ప్రచారం

ధర్మపురి: శోభకృత్ నామ సంవత్సరం పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని తెనుగువాడలో లోక కల్యాణార్థం త్రైత సిద్ధాంత గ్రంథాలను, జ్ఞాన ధర్మ ప్రచారం చేశారు. సేవాసమితి సభ్యులు ఆర్.రాజు, రాకేశ్, ఎం.రాజు, విక్రమ్ దీక్షిత్, సునీత, రవళి, స్వాతి, ఉమ, సంధ్యారాణి ఉన్నారు.

తెలుగు నాటకరంగ దినోత్సవం



నివాళి అర్పిస్తున్న కళాకారులు

కొడిమ్యాల: మండల కేంద్రంలోని అక్షయ గార్డెన్‌లో తారకరామ కళానిలయం నాటక రంగ సంస్థ సభ్యులు తెలుగు నాటకరంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరి వీరేశలింగం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి ఆయన నాటక రంగానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. శ్రీతారకరామ కళానిలయం కళాకారులు హనుమయ్య చారి, సంధిరెడ్డి లక్ష్మ రెడ్డి, గంగయ్య వడ్లకొండ హనుమండ్లు, బొమ్మ సురేశ్, కంచర్ల గంగాచారి, ఇనుగంటి సత్యానందం, ముమ్మడి హరికష్ణ ప్రసాద్, ఎర్రోజు మోహన్, ఆదిరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విత్తనశుద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాలి



మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభ

కథలాపూర్: రైతులు సాగుకు ముందు విత్తనశుద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాలని పొలాస వ్యవసాయ పరిశోధన సంస్థ అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని సిరికొండలో పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం నిర్వహించారు. రైతులకు పంటసాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఉపసర్పంచ్ కొడిపెల్లి రవీందర్‌రెడ్డి, బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గాండ్ల స్వామి, దొప్పల జలందర్ పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలను బ్యాన్ చేయండి



ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

జగిత్యాలటౌన్: నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రయివేట్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలను సీజ్ చేయాలని కోరుతూ ఆదివారం పాఠశాల ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ మూడేళ్లుగా నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేట్ పాఠశాల నిర్వహిస్తున్నారని, ఆధారాలతో సహా జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఒక పేరు మీద పాఠశాలకు అనుమతి ఉంటే వేరే పేరుతో పాఠశాల నడుస్తోందని తెలిపారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నా విద్యాధికారి పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిచ్చేలా ఉందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ పర్యవేక్షణ పూర్తిగా కరువైందని వారు విమర్శించారు.

'ప్రజల్లో ఉంటూ.. పార్టీని బలోపేతం చేద్దాం'



పార్టీ కమిటీల ఏర్పాటుపై చర్చిస్తున్న నాయకులు

సారంగాపూర్: ప్రజల్లో ఉండి పార్టీని బలోపేతం చేద్దామని బీజేపీ బీర్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పడాల తిరుపతి అన్నారు. ఈ మేరకు ఆదివారం బీర్‌పూర్ మండలం తాళ్లధర్మారం తదితర గ్రామాల్లో వివిధ కమిటీలను ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మరో ఆరునెలల్లో శాసనసభ ఎన్నికలు వస్తున్నందున ప్రజల్లోనే నాయకులు, కార్యకర్తలు ఉండాలని సూచించారు. పార్టీ మండల అధ్యక్షుడు మ్యాడ జనార్దన్, ఉపాధ్యక్షుడు దుంపెట మల్లేశం, వివిధ కమిటీల అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్, పెండల ప్రతాప్, ఉయ్యాల స్వామి, తాటి తిరుపతి, బనుక నాగేష్, మెండు అజయ్, న్యాసం ఉదయ్ పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యవర్గం



ఎన్నికైన నూతన కార్యవర్గం

కోరుట్ల: వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం కోరుట్లలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొమిరెడ్డి రాంచందర్, ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు, కటుకం జగదీష్, ప్రధాన కార్యదర్శిగా ఉరుమడ్ల మహేశ్, కార్యదర్శులుగా గొర్రె భీమన్న, రుషికేష్, ఈసీ సభ్యులుగా సాయిదుర్గ, ఎండీ అజీమ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సాయిలు, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు రాజయ్య, రామకృష్ణ, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్, ఎలక్షన్ ఆఫీసర్ బాబు శ్రీనివాస్, జైపాల్, గంగాధర్, అర్జున్, విజయ్, ముకేశ్, రెతీష్, అమర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న నేతలు

వెల్గటూర్: మండలంలోని తాళ్లకొత్తపేటలో మండల అధ్యక్షుడు చల్లూరి రాంచంద్రం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచంద్రం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అర్థమయ్యే రీతిలో వివరించి చెప్పాలని పార్టీ శ్రేణులకు సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పత్తిపాక వెంకటేశ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, తాళ్లకొత్తపేట గ్రామశాఖ అధ్యక్షుడు ధర్మాజి సతీశ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు ధ్యావనపెల్లి సుధాకర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధ్వజస్తంభానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కోరుట్ల: పట్టణంలోని సాయిరాంపుర కాలనీలో గల భక్తాంజనేయ స్వామి ఆలయంలో నవగ్రహ సహిత ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపనకు ఆదివారం భూమిపూజ చేశారు. కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఇబ్రహీంపట్నం ఎంపీడీవో ప్రభు, ఆలయ కమిటీ సభ్యులు కంచె కుమారస్వామి, సత్యనారాయణ, రవి, లక్ష్మీనారాయణ, పాయికారి రవి, కటుకం సునీల్, రాజు, గంగిశెట్టి కృష్ణ, మనోహరాచారి తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం



మాట్లాడుతున్న మాట్ల బుచ్చయ్య

మల్లాపూర్: రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్రంతో పాటు రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాట్ల బుచ్చయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని రత్నాపూర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్, ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దుమాల గంగరాంతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గాన్ని ప్రకటించారు. మండల కన్వీనర్‌గా సురేశ్ (రత్నాపూర్), కోకన్వీనర్ గంగాధర్‌ను నియమించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ సురేశ్, నాయకులు పట్నం రమేశ్, మహేశ్, లింగమూర్తి, మహేశ్‌కుమార్, గోపి, నడ్పి మల్లయ్య, సతీశ్, గంగమల్లయ్య పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, టీచర్లు

కోరుట్ల: పట్టణంలోని ఆదర్శ విద్యాలయంలో 1995–96లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం జీఎస్ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఆనాడు వారికి పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులను ఆశీర్వదించారు. ఉపాధ్యాయులు కృష్ణకుమార్, వెంకటరమణ, రాజేంద్రప్రసాద్, అందె రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ, అహ్మద్ హుస్సేన్, నర్సింహారెడ్డి, ఎక్కల్‌దేవి వెంకటరమణ, రవికుమార్, జగ్గయ్య, నరహరి, రాజశేఖర్, విద్యార్థులు గంగుల రాజశేఖర్, దివాకర్, కిషోర్, నాగరాజు, విజయ్ పాల్గొన్నారు.